

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 29 సెప్టెంబర్ 2025 పేజీలు 8


# విజయవంతంగా బి.ఆర్.ఎస్ జన గర్జన సభ




- అడుగడుగునా కేటీఆర్ కు నీరాజనాలు పలికిన గులాబీ దండు.
- రాష్ట్రంలో బి జె పి కాంగ్రెస్ జాయింట్ వెంచర్ ప్రభుత్వం నడుస్తుంది.
- ఇచ్చిన హామీలు నెరవేర్చలేక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసింది.
- తప్పుడు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.
- ప్రజలకు రైతులకు బాకీ పడ్డ రేవంత్ ప్రభుత్వం.
- రానున్న స్థానిక ఎన్నికల్లో అచ్చంపేట గడ్డపై గులాబీ జెండా ఎగరాలి.
- ఇంటింటా ప్రజలకు బాకీ కార్డులను పంపిణీ చేయాలి.
- రానున్నది మళ్ళీ డిఆర్ఎస్ ప్రభుత్వమే.
- కేసీఆర్ పోరాడి సాధించిన తెలంగాణను ఆగం చేసిండ్రు.
- బి ఆర్ ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్

మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట లో ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అచ్చంపేట బి.ఆర్.ఎస్ పార్టీ సమన్వయకర్త మర్రి జనార్దన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన బి.ఆర్.ఎస్ జన గర్జన సభ విజయవంతంగా ముగిసింది. ఈ జనగర్జన సభకు మాజీ మంత్రి బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు. కేటీఆర్ కు అడుగడుగునా అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు డిఆర్ఎస్ పార్టీ గులాబీ దండు ఘనంగా స్వాగతం పలికారు. బహిరంగ సభకు విచ్చేసిన అచ్చంపేట ప్రజలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసగించిందని, ఆసరా పెన్షన్లు 4వేల రూపాయలకు పెంచుతామని ఒకే ఇంట్లో ఇద్దరి వృద్ధులకు ఇస్తామని వికలాంగులకు 6000 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేక చేతులెత్తేసిందని అన్నారు పింఛన్లు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళలకు 2500, ఉచిత స్కూటీలు, ఇచ్చిన హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఏరియా కోసం నాన అవస్థలు పడుతున్నారని, గత పదేళ్ల పాలనలో రైతులకు ఏనాడైనా యూరియా కష్టాలు ఉండేవా అని ప్రజలను రైతులను అడిగారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ హయాంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ప్రాజెక్టులు 90% పూర్తి చేశామని అచ్చంపేట శ్యామలం చేసేందుకు ఎత్తిపోత పథకాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పక్కనే ఉన్న కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తును పెంచుతుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచితే చుక్క నీరు కృష్ణానదికి రావని అన్నారు. కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడే దమ్ము ధైర్యం సీఎం రేవంత్ రెడ్డికి లేదని ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అచ్చంపేట నల్లమల గడ్డపై గులాబీ జెండా ఎగరవేయాలని కాంగ్రెస్ పార్టీ బాకీబడ్డ బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేయాలని డి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ అబద్దాల పునాదులపై ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిన్న హామీలను అమలు చేయలేక కేసీఆర్ పై దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. 20 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కోట్లాది రూపాయలు అప్పులపాలు చేసిందని, ప్రభుత్వం చేతులెత్తిసిందని అన్నారు వారి మంత్రులే మళ్లీ మా ప్రభుత్వం వస్తుందో లేదో అని నేను ఎమ్మెల్యేను అవుతానో లేదో అని వారిలో వారికే అనుమానాలు తలెత్తేయని, స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఫోటో మాట మాట్లాడుతున్నాడని నల్లమల గడ్డ పులి కాదని ఆయన నక్కా అని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు కొట్లాడేది ఒక కేసీఆర్ ఏ అని అన్నారు. నల్లమల్ల పులివైతే అలమట్టి డ్యాం పై ఎత్తు పెంచకుండా కొట్లాడాలని సూచించారు. అలమట్టి డ్యాం ఎత్తు పెంచితే కృష్ణా నదికి చుక్క నీరు రాకుండా తెలంగాణ ఆంధ్ర ఎడారిగా మారుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని చిత్తు చెత్తగా ఓడించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడేది ఒక్క కేసీఆర్ ఏనని అన్నారు. 2001 సంవత్సరంలో కెసిఆర్ ఆర్డీఎస్ నీటి కోసం సుంకేసుల డ్యామ్ వద్ద పోరాడి నీటిని సాధించారని, రాయలసీమ వారిని ఎదిరించి గద్వాల అలంపూర్ కు నీటిని తెచ్చారని అన్నారు ప్రజలు గత ఎన్నికల్లో కాంగ్రెస్ చెప్పిన మాటలకు మోసపోయారని నేడు అందరం అనుభవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకుడు పోకల మనోహర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ పార్టీలకు చెందిన అధ్యక్షులు, కార్యకర్తలు, టిఆర్ఎస్ పార్టీ అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లి లో అట్టహాసంగా 134 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు

- ఆదర్శ గ్రామంగా సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం, - ఇందిరమ్మ ప్రభుత్వం దేశానికే ఆదర్శం
- రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి



**వంగూరు సూర్య న్యూస్ :** ఇందిరమ్మ రాజ్యం దేశానికే దర్శమని రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు వాకాటి శ్రీహరి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో 134 కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలు శంకుస్థాపన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ ప్రజాసంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగాముందుకెళ్తుందన్నారు. తెలంగాణ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. కొండారెడ్డిపల్లి గ్రామం అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఉన్న ప్రజా ప్రభుత్వం విద్య వైద్య సేవలు యువతకు నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామం దేశంలోనే ఓ ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుందన్నారు. ఇటీవల గ్రామంలో 516 ఇందిరమ్మ గృహాలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు అన్నింటికీ సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామం విద్యుత్ స్వావలంబన సాధించిందన్నారు.


మిగతా 2లో


## జనని హాస్పిటల్ లో ప్రాణం విలువ రెండు లక్షలు మాత్రమే....

- వైద్యుల నిర్లక్ష్యంతో బాలిక మృతి
- సకాలంలో వైద్యం అందించకపోవడంతో బాలిక మృతి




హాస్పిటల్ ముందు తల్లిదండ్రులు. బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** వైద్యుల నిర్లక్ష్యంతోనే ఓ బాలిక మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో వెలుగుచూసింది. మృతురాలి కుటుంబ సభ్యులు,తెలిపిన వివరాల ప్రకారం వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన శిరీష,రాముడు దంపతుల కూతురు రమ్య(05) ఆదివారం తెల్లవారుజామున కడుపునొప్పితో బాధపడుతుండగా దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన చిన్నారిని చికిత్స నిమిత్తం పెబ్బేరు పట్టణంలోని జనని హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. హాస్పిటల్‌కు తీసుకొచ్చి తమ కూతురుని కాపాడాలని ఆస్పత్రి వైద్యులను వేడుకున్నారు. దీంతో ఆసుపత్రి వైద్యులు కడుపునొప్పి తగ్గడానికి నాలుగు ఇంజక్షన్లు ఇచ్చారు. తర్వాత బాలికకు కడుపు నొప్పి తీవ్రతరం కావడంతో లోపల పేగు మడత పడిందని వేరే ఆస్పత్రికి తీసుకెళ్లాలని ఉచిత సలహ ఇచ్చారు. అక్కడి నుంచి మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మార్గమధ్యంలోనే బాలిక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పెబ్బేరు ప్రవేట్ ఆసుపత్రి వైద్యులు సరైన వైద్యం అందించకపోవడంతో


మిగతా 2లో

## కొండారెడ్డిపల్లి లో అట్టహాసంగా 134 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు

(మొదటి పేజీ తరువాయి)





కొండారెడ్డిపల్లి గ్రామ సౌర విద్యుత్ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 10.53 కోట్లతో అందులో రూ. 7.96 కోట్లతో సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటు చేయడం జరిగిందని మిగతా రూ. 2.59 కోట్లను మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించినట్లు తెలిపారు. గ్రామస్తులకు విద్యుత్ వినియోగంలో స్వేచ్ఛ కల్పించడమే కాక ఆర్థిక ఆదాయాన్ని కూడా గ్రామ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లు తెలిపారు. పాఠశాలలు అంగన్వాడీలు ప్రభుత్వ భవనాలకు కూడా సోలార్ ఏర్పాటు విద్యుత్ బిల్లుల లేకుండానే జీవిత జీవన విధానం పర్యావరణ పరిరక్షణ ఆర్థిక ఆదాయం రెండింటికీ దోహదం చేసే విధంగా పునరుత్పత్తి శక్తికి ప్రాధాన్యతనిచ్చే దిశగా రాష్ట్రస్థాయిలో ప్రథమంగా కొండారెడ్డిపల్లి గ్రామాన్ని మార్గనిర్దేశం చేస్తుందని తెలిపారు. ఇంటి వినియోగం తర్వాత మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ఏర్పాట్ల తో పాటు విద్యార్థులకు నైపుణ్యమైన వైద్యవిద్యనుఅందించడంతోపాటు ప్రతి జిల్లాలో డయాబెటిస్ నుండి క్యాన్సర్ వరకు చికిత్స అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా డయాలసిస్ కేంద్రాలుఏర్పాట్లు చేసిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన గంటలోపు వైద్యం అందించే విధంగా తెలంగాణవ్యాప్తంగా ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తామని మంత్రులు పేర్కొన్నారు. క్యాన్సర్ నివారణకు రాష్ట్ర ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని క్యాన్సర్ నివారణకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ కూచుకుల్ల రాజేష్ రెడ్డి డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కె వి ఎన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి ప్రజా ప్రతినిధులు సంబంధిత జిల్లా మండల అధికారులు మండలగ్రామస్థాయి నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనని హాస్పిటల్ లో ప్రాణం విలువ రెండు లక్షలు మాత్రమే....

(మొదటి పేజీ తరువాయి)



పరిస్థితి విషమించి రమ్య మృతి చెందిందని బాలిక తల్లిదండ్రులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న రమ్య బంధువులు ఆస్పత్రికి చేరుకుని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.. పలువురు రాజకీయ నాయకుల మధ్య బాలిక కుటుంబానికి రూ. 2 లక్షలు ఇచ్చేలా ఒప్పందం కుదిర్చినట్టు సమాచారం. ఇట్టి విషయంపై పెబ్బేరు ఎస్ఐని వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## మ్నెగ్దుంపూర్‌లో అభివృద్ధి పనుల ప్రారంభం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని మ్నెగ్దుంపూర్ గ్రామంలో అభివృద్ధి దిశగా మరో అడుగు పడింది. ఆదివారం సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనుల కోసం భూమిపూజ నిర్వహించగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సూర్యప్రకాశ్ రెడ్డి ప్రధానంగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విగ్నేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోరం మహేష్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు కొక్కులింగం, నాయకులు ఎల్కోటి జనార్దన్ రెడ్డి, కొక్కు శంకర్, భీమకవి సత్యనారాయణ, బసవరాజు గౌడ్, నర్సింలు, అశోక్, భాస్కర్‌తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ పనుల ప్రారంభంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ గాంజయి, మత్తు పానీయాలకు వ్యతిరేకంగా పోరాడదాం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** పివైఎల్ ఆధ్వర్యంలో నారాయణపేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా కోశాధికారి గణేష్, జిల్లా నాయకులు బి.కృష్ణ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు బి.నరసింహ మాట్లాడుతూ దేశం కోసం 29 ఏళ్లకే ఊరి కంబాన్ని ముద్దాడి బ్రిటిష్ వారి గుండెల్లో వణుకు పుట్టించిన నిజమైన దేశ స్వాతంత్ర భక్తుడు షహీద్ భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని దేశంలో సాగుతున్న అమెరికా సామ్రాజ్యవాదం కులం మతం గంజాయి మత్తు డ్రగ్స్ లాంటి వాటికి వ్యతిరేకంగా యువత పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రశాంత్, డివిజన్ నాయకులు బాలకృష్ణ, అరుణోదయ, జిల్లా అధ్యక్షులు రాములు, పార్టీ గ్రామ కార్యదర్శి వై సాయిలు పి వై ఎల్ నాయకులు, శ్రీకాంత్, మహేష్, రాము, నగేష్, రాజు కథలప్ప, మాణిక్యప్ప, అరుణ్, కేశవులు, తదితరులుపాల్గొన్నారు

## భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ గంజాయి మత్తుపానియాల నిర్మూలనకై పోరాడుదాం!



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఉడ్మల్గిద్ద గ్రామంలో భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కామ్రేడ్ భగత్ సింగ్ ఆశయ సాధనకై యువకులు ముందుకు రావాలి అని పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28 నాడు బంగా అనే గ్రామంలో విద్యావతి , కిషన్ సింగ్ లకు జన్మించాడు అని,స్వతంత్ర పోరాట సమయంలో దేశానికి నిజమైన స్వాతంత్రం రావాలని అందరికీ చదువు ఉపాధి ,ఉద్యోగాలు మహిళలపై వివక్షత లేని సమానత్వం, ప్రజాస్వామ్యం, లౌకికత్వంతో కూడిన స్వతంత్రం కావాలని భగత్ సింగ్ భావించాడు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏఐయుకె ఎస్ జిల్లా నాయకులు తాయప్ప, పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి మధు పి వై ఎల్ జిల్లా నాయకులు మహేష్ , రాజు , నాయకులు గ్రామ భీంశప్ప, వెంకట్ రెడ్డి, రవి, శంకర్, రవీందర్, బసిలింగప్ప, వెంకటేష్, నర్సిములు, అశోక్, నాగప్ప, తాయప్ప, అమర్, బుగ్గేష్, డావుల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ గజలేశ్వరి మాత ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వెంకటేశ్వర కాలనీ లో ఏర్పాటు చేసిన దుర్గామాత నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గజలప్ప, శ్రీనివాస్, జికే వెంకటప్ప, లక్ష్మప్ప, రాజు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆలోచనలతో యువత ముందుకు సాగాలి :



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అమర వీరులలో ముందు వరుసలో నిలిచిన షహీద్ భగత్‌సింగ్ జీవితం నేటి యువతకు మార్గదర్శకం కావాలని వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు వాకిటి శివకుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ %-% భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు చిన్న వయసులోనే స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించారు. వారి ఆత్మత్యాగం యుగయుగాలపాటు గుర్తుండిపోతుంది. యువత నేటి సమాజాన్ని మార్చడానికి, భగత్‌సింగ్ కలలలోని సమాజాన్ని నిర్మించడానికి ముందుకు రావాలి. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, పక్కదారి పడుతున్న వారిని సరైన మార్గంలో నడిపించాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహేష్ గౌడ్, ఎన్.తిరుపతి, కుక్కలి వెంకటప్ప, సి.అశోక్ కుమార్, గోవింద్ రాజ్, ఎన్.రాఘవేందర్, తులసిదాస్, చీర్ల చంద్రప్ప, సి.రమేష్, సప్పటి ఆంజనేయులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుని సన్మానించిన మిత్ర బృందం



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఉడ్మల్ గిద్ద గ్రామానికి చెందిన రఘుపాల్ రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలములోని సిద్దాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. దసరా సెలవులు కావడంతో 1990-91 లో ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్ర బృందం అందరూ కలిసి తోటి మిత్రుడు ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్తింపు పొందిన శుభసందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానం చేసి అభినందించారు. తనని ఇంత గొప్పగా సన్మానించడం చాలా గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

## అలుగు పారిన లోకుర్తి ,లక్ష్మీపూర్ చెరువులు ఆనందంలో మునిగి తేలిన గ్రామస్థులు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని లోకుర్తి ,లక్ష్మీపూర్ చెరువులు మత్తడి దూకుతున్నాయి. గ్రామ రైతులు అలుగు పారుతున్న సమయంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించి,గంగమ్మ తల్లికి హారతి ఇచ్చారు. సకాలంలో వర్షాలు కురిసి రైతుల పంటలు బాగా పండాలని కోరారు. అలాగే లక్ష్మీపూర్ చెరువు అలుగు ఉధృతి చాలా ఎక్కువగా ఉండడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దసరా సెలవులు కావడంతో పిల్లలు ఎవ్వరూ కూడా చెరువు వద్దకు వెళ్లకూడదని గ్రామస్థులు కోరుతున్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ యువ నాయకుడు జోగిరాజు, కే శ్రీను, కే చంద్రప్ప, నీరటి సతిష్, నిరటి బుగ్గప్ప, దుబ్బ నరసింహులు, టీ సురేష్ రెడ్డి, కే చిన్నయ్య, దుబ్బ పెంటప్ప, సైదులప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జషువా జయంతి..



**గుండుమాల్ సూర్య న్యూస్:** ఆధునిక దళిత కవి గుర్రం జాషువా130వ జయంతి వేడుకలను ఆదివారం గుండుమాల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఉద్యమ నాయకులు గౌరగళ్ళ కృష్ణ మౌర్య మాట్లాడుతూ ఆధునిక దళిత కవి, కవి రచయిత,సాహితికారుడు,నవయుగ కవి చక్రవర్తని అన్నారు. చిన్నతనం నుండి బొమ్మలు గీయడం పాటలు పాడడం ఎంతో సృజనత్మకథ సాధించాడు అపారమైనా జ్ఞానము సంపాదించడాని అన్నారు. జషువా అనేక అవమానాలు ఎదుర్కొన్నాడు,అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని ఈ మూఢచారాలపై తిరగబడ్డాడు. చిత్కారాలు ఎదురైనా చోటే సత్కారాలు పొందాడు. 36 గ్రంథా రచనలు చేసారని అన్నారు. జాషువా చేసిన సేవలు,ఆయన ఆలోచనలు తెలుసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సేవలను కొనియాడరు. కులం మతం బేధం లేకుండా అందరం కలిసి మెలిసి ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బహుజన సమాజ్ పార్టీ కోడంగల్ నియోజకవర్గం అధ్యక్షుడు ఎర్ర కృష్ణ న్న,లంగారి గణేష్, మాలేకాడి సిద్దన్న, జోగామోళ్ళ కొండన్న, తోట్ల దస్తన్న,బర్రె దస్తన్న, వేపూర్ కృష్ణ, విద్యార్థినిలుయులు పాల్గొన్నారు.

## శ్రీ రాముని రూపంలో అమ్మవారి దర్శనం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రం దూల్ పేట అంబా భవానీ మందిరంలో శ్రీ రాముని రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భ గా భక్తులు భజన కార్యక్రమాలు నిర్వ హించారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం దేవి శరన్నవరాత్రుల సందర్భంగా నారాయణ పేట మాదివాలా రజక సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు, పూజా కార్యక్రమం లో జిల్లా రజక సంఘం అధ్యక్షు డు చంద్రశేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి భైరంకొండ సాయి బన్న,వెంకటప్ప, రఘు స్వాములు పాల్గొన్నారు.

## రాష్టంలో క్రీడాభివృద్ధికి కృషి :

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నగరంలోని స్టేడియం మైదానంలో జరిగిన 11 వ రాష్ట్ర స్థాయి సీనియర్ పురుషుల ఫుట్ బాల్ టౌర్నమెంట్ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ టౌర్నమెంట్ పోటీలను విజయవంతంగా నిర్వహించినందుకు ఫుట్ బాల్ అసోసియేషన్ జిల్లా బాధ్యులను ప్రత్యేకంగా అభినందించారు. మహబూబ్ నగర్ ను స్పోర్ట్స్ హబ్ గా అభివృద్ధి చేసుకోవల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. జిల్లాలో ఉన్న క్రీడా ప్రేమికులు ఏ క్రీడలను ఎంచుకున్న వారిని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. క్రీడల్లో గెలుపు ఓటమి సహజమే అని ఓడిన జట్టు మరింత శ్రమించి వచ్చే సంవత్సరం విజయాన్ని సొంతం చేసుకోవాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, రాష్ట్ర ఫుట్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి జి.పి.ఫల్గున, మహబూబ్ నగర్ ఫుట్ బాల్ అసోసియేషన్ సభ్యులు రంగరాజు, రమేష్, శంకర్ లింగం, భానుకిరణ్ మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఉమర్, మునీర్, రాషెద్ ఖాన్, ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు





**పాలమూరు సూర్య న్యూస్:** నగరంలోని బ్రాహ్మణవాడి వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఉత్సవాల్లో ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఏడుకోట్ల 77 లక్షల 77 వేల 7 వందల 77 రూపాయల 77 పైసలతో మహాలక్ష్మి దేవికి అలంకరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహాలక్ష్మి దేవిని దర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి గుండా వెంకటేశ్వర్లు,మిర్యాల వేణుగోపాల్, తల్లం నాగరాజు, మీడియా ఇన్చార్జి ఎదిరే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటూ కార్యక్రమాలు నడిపిస్తున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు గుండాల రాఘవేంద్ర శర్మ భక్తులను ఆశీర్వదించి పూజలు చేపడుతున్నారు.

## గ్రామానికి గౌరవం తెచ్చిన కొత్తపల్లి విద్యార్థులు





**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ముల పిల్లలు ఎన్. రమాదేవి, ఎన్. మహేష్ కుమార్ ఇద్దరూ ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు విద్యార్థులను అభినందించారు. గ్రామానికి గర్వకారణమైన ఈ విజయంపై సి.వి. అశోక్ తన కుటుంబ సభ్యులతో కలిసి రమాదేవి, మహేష్ కుమార్‌లను శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల తల్లిదండ్రులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

## లక్ష్మీపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఇల్లు

**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు...**



**చిన్నం బావి, సూర్య న్యూస్ :** ఆదివారంవనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని లక్ష్మీ పల్లి గ్రామంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు మేకలశేకర్ యాదవ్ బంధువుల ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధం కావడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ ఆధ్వర్యంలో లక్ష్మీ పల్లి గ్రామానికి చేరుకొని ప్రమాదం జరిగిన కారణాలను తెలుసుకొని కాలిపోయిన ఇంటిని సామాగ్రిని పూర్తిగా పరిశీలించడం జరిగింది. ఇంట్లో బీరువా బీరువాలో ఉన్న డబ్బులు పేపర్లు బట్టలు విలువైన సామాగ్రి పూర్తిగా దగ్ధమైందని అలాగే బయట రూములో కంప్యూటర్ సిస్టం సిపియు టీవీ వంట సామాగ్రి పూర్తిగా దగ్ధమైపోయిన పరిస్థితిని చూసి చలించిపోయారు, వెంటనే చిన్నంబావి తాసిల్దార్ గారికి ఫోన్ చేసి ప్రమాదవశాత్తు కాలిపోయి పూర్తిగా ఆస్తి నష్టం సంభవించి కట్టుబట్టలతో మిగిలిన సంబంధిత ఇంటిని ప్రభుత్వం తరఫున వెంటనే పరిశీలించి నష్టం అంచనా వేసి ప్రభుత్వం తరఫునుంచి నష్టపరిహారం అందే విధంగా ప్రయత్నం చేయాలని సూచించగా వారు రేపు ఉదయం తాసిల్దార్ కార్యాలయం నుండి బృందాన్ని పంపిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లు ఇంట్లోని వస్తువులు పూర్తి దగ్ధమైనా అభద్రతాభావానికి గురి కావద్దని ధైర్యంతో ఉండాలని భారతీయ జనతా పార్టీ మీకు అండగా ఉంటుందని పార్టీతో పాటు ప్రభుత్వం తరఫున మాట్లాడి మీకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఇల్లును పరిశీలించిన వారిలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు ఉన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణ,భీమ నదులు



**కృష్ణ సూర్య న్యూస్ :** ఎగువ కర్ణాటక, మహారాష్ట్ర లో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణ,భీమ నదులు ఉధృతంగా పొంగిపోర్లుతున్నాయి. మండలంలోని తంగిడిగిలో భీమా , కృష్ణ నదుల కలిసి తెలంగాణలో ప్రవహిస్తుండా నది తీరాన పరివాహక ప్రాంతాలా ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఆదివారం మండలంలోని తీరు ప్రాంతాల వద్ద నది ఉధృతిని మండల తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై నవీద్ , మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2 లక్షల 20 వేల క్యూసెక్కుల నీటీని కృష్ణ,భీమా నదుల ద్వారా నీరు పోటెత్తడంతో వరద ప్రవాహం పెరిగిందన్నారు. అదేవిధంగా కృష్ణ,భీమ నదుల తీరాన సుకుర్ లింగంపల్లి, ఐనాపూర్, కుసుమూర్తి, తంగిడి, గుర్జాల్ ,హిందూపూర్,వాసునగర్ కాలహళ్లి ,గుడెబల్లూర్ గ్రామాల్ల తీరాన ఉన్న సూమారు 785 ఎకరాలు వరి పంటలు,185 ఎకరాల పత్తి పంటలు నీట మునిగిన్నట్లు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ తెలిపారు. ఉధృతంగా ఉండటం వల్ల తీరా ప్రాంతాల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. పంట పొలాలు నీట మునగడంతో నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత రైతులకు ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం అందేలా కృషి చేస్తామన్ని మండల అధికారులు పేర్కొన్నారు. తీర , లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తమై సురక్షితమైన ప్రాంతానికి తరలి వెళ్లారు. ముఖ్యంగా ప్రజలకు ఎమైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే రెవెన్యూ అధికారులకు, పోలీస్ అధికారులకు,లేదా డయాల్ 100 ఫోన్ చేసి సమాచారం అందించి సహాయం పొందాలన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు







**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనం గా జరుగుతున్నాయి. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో మెప్మా,డి.పి.ఆర్.ఓ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్, అగ్నిమాపక శాఖ,ఎస్.సి.కార్పొరేషన్ శాఖల నుండి పెద్ద ఎత్తున మహిళలలు కుటుంబ సభ్యులతో హాజరై బతుకమ్మ పాటలకు లయబద్ధంగా బతుకమ్మ లు ఆడారు.పెద్ద ఎత్తున హాజరైన మహిళలకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ శ్రీనివాస్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పేట మార్కెట్ యార్డులో ఘనంగా బతుకమ్మ పండుగ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఆదివారంమార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ఆధ్వ ర్యంలో బతుకమ్మ పండుగ ఉత్సవా లు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు.ఈ సందర్భంగా రైతులకు ప్రజలకు చైర్మన్ సదా శివారెడ్డి వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు బతుక మ్మ పండుగ,దసరా పండగ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శరణప్ప, వెంకటయ్య, రాజా రెడ్డి, సెక్రటరీ, సూపర్వైజర్ సంగ మేశ్వర, గంజ్ వ్యాపారులు కన్న జగదీశ్, శివకు మార్,సింగారం శ్రీనివాస్ రెడ్డి, వెంకోబా,అనంత రెడ్డి, దడ వాయిలు, హమాలీలు, మహి ళ కార్మికులు, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు మరియు మార్కెట్ యార్డు షాప్ యజమానులు మహిళలు పాల్గొన్నారు.

## కంటి ఆసుపత్రి వైద్యుడు అదృశ్యం
## పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు

**మద్దూరు సూర్య న్యూస్ :** మద్దూరు మున్సిపాలిటీ పరిధిలోని రెనివట్ల రోడ్డులో కంటి ఆసుపత్రి నడుపుతున్న డాక్టర్ రమేష్ నాయక్ అనుమానాస్పదంగా అదృశ్యమయ్యారని ఆయన తండ్రి దామ్లు నాయక్ ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు రమేష్ స్నేహితుడు చిన్నస్వామి అనే వ్యక్తి నారాయణపేట బస్టాండ్ లో ద్విచక్ర వాహనంపై దింపినట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు రమేష్ ఆచూకీ కోసం రెండు బృందాలను ఏర్పాటు చేశామన్నారు, ఇది ఇలా ఉండగా, ఇద్దరూ వ్యక్తుల నుంచి నాకు ప్రమాదం ఉందని సూసైడ్ నోట్ రాసి వాట్సాప్ గ్రూపులో చెక్కర్లు కొడుతుంది ఆయన ఆత్మహత్య చేసుకుంటున్నానని వ్రాసి పెట్టిన పత్రం సంచలనంగా మారింది రేనినట్ల గ్రామానికి చెందిన డాక్టర్ తాజొద్దీన్ ఆయన సోదరుడు యాసిన్ నుంచి నాకు ప్రాణాహాని ఉందని నా చావుకి వారే కారకులని ఆత్మహత్య నోట్ రాయడం సంచలనంగా మారింది.



# ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు జలకళ

**- 39 క్రస్ట్ గేట్లు తెరిచి దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు 5 లక్షల 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల. ప్రాజెక్టుకు ఇన్ఫ్లో 5 లక్షల 7 వేలు**



**ధరూర్ సూర్యన్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుకుంటూ నీటి ప్రవాహం రోజు రోజుకు పెరుగుతూ పోతున్నది ప్రాజెక్టు అధికారులు మొత్తంలో దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువన ఉన్న నారాయణపూర్ ఆల్మట్టి ప్రాజెక్టుల నుంచి ఐదు లక్షల ఏడు వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం జూరాల ప్రాజెక్టు లోకి వచ్చి చేరుతున్నది జూరాల ప్రాజెక్టు అధికారులు 39 క్రస్ట్ గేట్లు తెరిచి 5,20,552 క్యూసెక్కుల నీటిని దిగువ శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. నెట్టెంపాడు బీమా ప్రాజెక్టులకు నీటి నిలుపుదల చేశారు. అలాగే కుడి,ఎడమ కాలువలకు కూడా నీటి నిలుపుదల చేశారు. విద్యుత్ ఉత్పత్తిని కూడా నిలుపుదల చేశామని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

# 'అన్న డిఎస్పి'చెల్లి మున్సిపల్ కమిషనర్'



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని కొల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని సత్రోనిపల్లి తండాకు చెందిన విస్లావత్ తారాబాయి,విస్లావత్ చందర్ నాయక్ ల కుమారుడు,కుమార్తె ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-1పరీక్షల్లో సత్తా చాటారు. కుమారుడు అరుణ్ కుమార్ డిఎస్పిగా,కూతురు స్వర్ణలత మున్సిపల్ కమిషనర్ గా ఎంపికైనారు.కాగా శనివారం రోజు హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులపై నియామక పత్రం తీసుకున్నారు.తల్లి విస్లావత్ తారాబాయి అంగన్వాడి టీచరుగా,తండ్రి చందర్ నాయక్ సామాన్య రైతు వీరికి నలుగురు సంతానం,ఒక కుమారుడు,ముగ్గురు కుమార్తెలు,పెద్ద కుమార్తె స్కూల్ అసిస్టెంట్ గా,రెండవ కుమార్తె స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నరు.ఒకే ఇంట్లో రెండు గ్రూప్-1ఉద్యోగాలు సాధించడంతో మండలానికి చెందిన పలువురు ప్రముఖులు,నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ,తారాబాయి,చందర్ నాయక్ దంపతులకు,శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రూప్ 2 ఫలితాలలో డిప్యూటీ తాసిల్దారుగా ఎంపికైన ఐజ మండల విద్యార్థి



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండల పరిధిలోని తొత్తినొని దొడ్డి గ్రామానికి చెందిన సురేష్ తనయుడు ఎం అశోక్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాలలో డిప్యూటీ తాసిల్దారుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తల్లిదండ్రులు గ్రామ అధికారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఒక సామాన్య మధ్య తరగతి నుండి వచ్చిన విద్యార్థి డిప్యూటీ తాసిల్దార్ స్థాయి పోస్ట్ సాధించారు అంటే మామూలు విషయం కాదని ఇట్టి విషయాన్ని గ్రామానికి ఆదర్శంగా మిగతా విద్యార్థులు కూడా తీసుకోవాలని అన్నారు.

# గ్రూప్ టు ఉద్యోగం సాధించిన యువతి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన బీటెక్ చదివిన యువతి మాకం వర్ష ఆదివారం వెల్లడించిన గ్రూప్ 2 పరీక్ష ఫలితాల్లో ఏ ఎస్ ఓ గా ఉద్యోగం సాధించింది, మాకం మోహన్, రజిత దంపతుల కూతురు అయిన వర్ష 2024లో నిర్వహించిన గ్రూప్ టు పరీక్ష రాసింది, వర్ష ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయంలో జనరల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ( ఏ ఎస్ ఓ )ఉద్యోగం వచ్చినట్టు సంతోషం వ్యక్తం చేసింది, తాను భవిష్యత్తులో యుపిఎస్ సివిల్ సర్వీసెస్ ఉద్యోగం సాధించాలని లక్ష్యంతో ఉన్నట్టు ఆమె చెప్పారు, వర్షకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## భవాని మాత అన్నపూర్ణ దేవిగా దర్శనం - భక్తుల రద్దీ



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని భవాని మందిరంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా ఏడవ రోజు భవాని మాత అన్నపూర్ణ దేవిగా అలంకరించబడి భక్తులకు దర్శనమిచ్చింది. ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలు, మంగళహారతులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవంశ సహస్రర్జున క్షత్రియ సమాజ్ అధ్యక్షులు అశోక్కుమార్ చౌదరి మాట్లాడుతూ, శరన్నవరాత్రి సందర్భంగా ప్రతిరోజూ అమ్మవారిని భిన్న భిన్న అవతారాల్లో అలంకరించి పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుంటున్నారని ఆయన వివరించారు. అమ్మవారి దివ్యదర్శనం కోసం దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు వస్తున్నారని అన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేవరకద్ర అభివృద్ధి శూన్యం

- బ్రహ్మోస్ మిస్సైల్ వస్తే దేవరకద్ర ప్రపంచ పటంలో నిలుస్తుంది
- బిఆర్ఎస్ పాలనలో దేవరకద్ర కు ఒక్క ఇల్లు నిర్మాణం చేయలేదు
- ప్రజల కోసం పనిచేసేందుకే న్యాయవాది వృత్తిని వదిలి పెట్టి రాజకీయాలకు వచ్చాను
- జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో దేవర్కద్ర మున్సి పాలిటిని గెలుచుకుంటాం
- ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే నాయకత్వం నచ్చి భారీగా కాంగ్రెస్ లో చేరికలు
- దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి




**చిన్న చింతకుంట. సూర్య న్యూస్:** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు ఆదివారము మండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే ఛాంబర్ లో బలుసుపల్లి దేవరకద్ర నుంచి దేవరకద్ర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉమ్మి గారి వెంకటేష్ బలుసుపల్లి మాజీ సర్పంచ్ శంకర్ మాజీ ఉపసర్పంచ్ తిరుపతయ్య మాజీ వార్డు మెంబర్లు బాలరాజు ఆంజనేయులు సోలా దాసరి లక్ష్మణ్ శాలి వీరాంజనేయులు మహిళలు దేవరకద్ర మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి 200 మంది కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని, కమిషన్లు వచ్చే పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులను చేయలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా దేవరకద్ర పట్టణంలో అండర్ పాస్ నిర్మించాల్సిన అవసరం ఉన్న అనాలోచితంగా, కమిషన్ల కక్కుర్తికి దేవరకద్ర పట్టణంలో రైల్వే బ్రిడ్జి నిర్మించి దేవరకద్ర పట్టణాన్ని రెండుగా చీల్చి దేవరకద్రను అధోగతి పాలు చేశారని గత ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే మండిపడ్డారు. గత ప్రభుత్వం పదేళ్లుగా అధికారంలో ఉండి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఒక డిగ్రీ కాలేజ్ ను తీసుకు రాలేదని, హాస్పిటల్ ను నిర్మించలేదని, కోర్ట్ ను ఏర్పాటు చేయలేదని, దేవరకద్ర పట్టణాన్ని మున్సిపాలిటీగా గుర్తించలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, 100 పడకల హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, పనులు ప్రారంభమయ్యాయని, త్వరలో కోర్టు కార్యకలాపాలు మొదలవుతాయని అన్నారు. పారిశ్రామికంగా వెనుకబడ్డ దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో పనిచేస్తున్నానని, అందులో భాగంగా బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిటీ సంబంధించి అధికారులు స్థల పరిశీలన చేశారని త్వరలో బ్రహ్మోస్ తయారీ యూనిట్ ఇక్కడ ఏర్పాటు అవుతుందని, అడ్డాకులకు డ్రై పోర్ట్ రాబోతుందని అన్నారు. త్వరలో ప్రభుత్వం దేవరకద్ర మున్సిపాలిటీకి 15 కోట్ల నిధులు మంజూరు చేయబోతుందని పేర్కొన్నారు, దేవరకద్ర మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేశామని, పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం దేవరకద్ర పట్టణంలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, మన ప్రభుత్వం దేవరకద్ర పట్టణంలో 71 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప మాజీ జెడ్పిటిసి బలుసుపల్లి లక్ష్మీకాంతరెడ్డి మాజీ ఎంపిటిసి కొండ అంజన్ కుమార్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి బాలస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు కురువ రాంపండు కొండ గోవర్ధన్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుగ పేరుతో పేద ప్రజల నడ్డి విరుస్తున్న ఆర్టీసీ



**ఐజ సూర్య న్యూస్ :** బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి 50శాతం నుండి 300శాతం వరకు అదనపు బాదుడు గద్వాల డిపో వారు దసరా పండుగ కు వారం ముందు నుండే బాదుడు ప్రారంభం డిపో లో ఉన్న అన్ని బస్సులు (మూలకు పడిన డొక్కుబస్సులు సైతం) అన్ని స్పెషల్ బస్సులు వాటిపై స్టిక్కర్స్ వేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దసరా పండుగ పేరుతో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే పేద ప్రజలపై విపరీతమైన టికెట్ రేట్లను పెంచి ప్రజలు తీవ్రంగా ఇబ్బందుల పాలు చేస్తుంది. ఉదాహరణకు దూరప్రాంతాలకు అనగా 30 నుంచి 50 కిలోమీటర్ల పైబడి ఉన్న ప్రాంతాలకు ప్రస్తుతమున చార్జీలతో అదనంగా 50% వసూలు చేస్తుంది అదేవిధంగా దగ్గర ప్రాంతాలు శాంతినగర్ నుండి కులుకుంట్లకు రూ10 నుండి40 కు పెంచారు. సమీప గ్రామాలకు వెళ్లే బస్సులపై 300శాతం అదనంగా పుషులు చేస్తుంది అనగా ప్రతి 10రూపాయల టికెట్ పైన 40 రూపాయలు టికెట్ ఇస్తున్నారు అనగా 300% పెంచి పేద ప్రజల డబ్బులు దోచుకుంటున్నారు. అదేవిధంగా గద్వాల కర్నూలు వంటి ప్రాంతాలకు వెళ్లే వాళ్లపై 50% అదనంగా టికెట్ పై వసూలు చేస్తున్నారు. కర్నూలుకు వెళ్లే ప్రయాణికులపై 80 రూపాయల టికెట్ పైన రూ 120 అలాగే అయిజ నుండి గద్వాలకు వెళ్లే ప్రయాణికులపై 40 రూపాయల టికెట్ పైన 60 రూపాయలు వసూలు చేయడం జరుగుతుంది వెంటనే ఈ బాదుడు ఆపకుంటే గద్వాల డిపో ముందు ప్రయాణికులతో కలిసి చార్జీలు తగ్గేవరకు ఆందోళన చేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో అయిజ పట్టణం మండలం బీజేపీ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, గోపాలకృష్ణ, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, లక్ష్మణ్ గౌడ్, లక్ష్మణ్ ఆచారి, మను రెడ్డి, ఖుషి, జి.రఘు, రాజు తదితరులు పాలుగోన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గట్టి పోటీనిస్తాం - బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబులి



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు నేడు ఒక ప్రకటనలో అన్నారు. జిల్లాలోని 13 జడ్పిటిసి స్థానాలు,13 ఎంపీపీ స్థానాలకు తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు బరిలో దిగుతారని అన్నారు. అదేవిధంగా ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లకు పార్టీ తరఫున పోటీలో ఉంటారని అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాలపై భారిగా కసరత్తు చేసారని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా గ్రామాలలో నీలి జెండా ఎగురవేయడానికి కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్టీ ఎజెండా ప్రకారము జనరల్ స్థానాలలో బీసీలకు అధిక ప్రాముఖ్యతను ఇచ్చి బరిలో నిలుపుతామని ఆయన అన్నారు. జిల్లాలోని అంబేద్కరిస్టులు, బహుజన భావజాలం ఉన్నవాళ్లు తమకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

## జనగర్జన బహిరంగ సభకు బయలు దేరిన బీఆర్ఎస్ శ్రేణులు



**చారకొండ: సూర్య న్యూస్ :** అచ్చంపేటలో నిర్వహించిన జనగర్జన బహిరంగ సభకు తాజా మాజీ ఎంపీపీ గుండె నిర్మల, చారకొండ తాజా మాజీ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని చారకొండ, శిరసనగండ్ల, మర్రిపల్లి, శాంతిగుడెం, రామచంద్రాపురం, తుర్కలపల్లి, తిమ్మాయిపల్లి, గోకారం, తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు పెద్ద ఎత్తున వాహనాల్లో తరలి వెళ్లారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ గజ్జె యాదయ్యగౌడ్, మాజీ సర్పంచులు యాతం శ్రీనివాసులు, నరేందర్ రెడ్డి, సవారి జంగయ్యగౌడ్, శ్రీను, రాంకొండ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కమలాకర్ రావు,పిఏసిఎస్ డైరెక్టర్ రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ గుండె కొండలయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఈదమయ్య, మాజీ కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండె యాదగిరి గౌడ్, కేశమొని మధు గౌడ్, గుండె శ్రీను, కొండల్ గౌడ్, కాటమయ్య గౌడ్, తన్నీరు రామకృష్ణ, చింతపల్లి చండీశ్వర్ గౌడ్, బొడ్డు శ్రీశైలం, గుండె గణేష్ గౌడ్, ఆరెళ్ళ సత్యం గౌడ్, మహేష్ గౌడ్, కుంభం కొండలయ్య గౌడ్,మట్ట అనిల్ గౌడ్, నారయ్యగౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ కొనుగోళ్లతోనే దేశాభివృద్ధి సాధ్యం

**- మన్‌కీ బాత్‌లో పలు కీలక అంశాలపై ప్రధాని సందేశం**




**వనపర్తి,సూర్య న్యూస్ :** పండుగల వేళ ప్రజలు స్వదేశీ వస్తువులనే ప్రాధాన్యంగా కొనుగోలు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రసారమైన 126వ 'మన్‌కీ బాత్' కార్యక్రమాన్ని రాష్ట్ర బీజేపీ నేత, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని సందేశంలోని ప్రధాన అంశాలను ఆయన వివరించారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ, దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో కేంద్రం ప్రకటించిన 'జీఎస్టీ పొదుపు ఉత్సవం' మద్దతు లభించిందని, ఇది మధ్యతరగతి, నిరుపేద కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, మరోసారి స్వదేశీ వినియోగంపై ప్రధాని మోదీ ప్రత్యేకంగా దృష్టి సారించారు.

### మహానంది జాతీయ పురస్కారం అందుకున్న శ్రీహరి ఆచార్యులు



**వనపర్తి రూరల్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కదుకుంట్ల గ్రామానికి చెందిన శ్రీహరి ఆచార్యులు గారికి గత 15 సంవత్సరాలుగా పురోహిత రంగంలో చేస్తున్న విశేష కృషికి గాను హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో తెలుగు సంస్కృతి సాహితీ సేవ ట్రస్టు" వారు మహా నంది జాతీయ పురస్కారం" బహుకరించి సత్కరించారు. ఈ పురస్కారాన్ని సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఇలాంటి పురస్కారాలు మరెన్నో అందుకోవాలని కదుకుంట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎంపిటిసి స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని 15 ఎంపిటిసి స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు అయినట్లు ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ కొల్లూరు (బీసీమహిళ)కు, పోమాల(ఎస్టిజనరల్)కు కామారం (బీసీజనరల్ )కు, చౌడూర్ (ఎస్టీమహిళ) కు, గురుకుంట (బీసీజనరల్)కు, నవాబుపేట (సాధారణమహిళ) కు, కొండాపూర్(బీసీజనరల్)కు, యన్మన్ గండ్ల (బీసీమహిళ)కు, కాకర్లపహాడ్ (ఎస్సీమహిళ)కు, తీగలపల్లి(సాధారణమహిళ)కు, కారుకొండ(ఎస్సిజనరల్)కు, కూచూర్(ఎస్సిజనరల్)కు, ఇప్పటూర్(సాధారణజనరల్)కు, లోకిరేవు (బీసీమహిళ) కు, కిషన్ గూడ(సాధారణజనరల్)కు కేటాయించినట్లు, మండల జెడ్పిటిసి స్థానానికి(ఎస్సీ మహిళ), మండల ఎంపీపీ స్థానానికి(బీసీ జనరల్) రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు ఆయన తెలిపారు.

### నేడు కలెక్టరేట్ ముందు గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

**పాలమూరు సూర్య న్యూస్:** తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు దసరా లోపల చెల్లించాలని నేడు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కురుమూర్తి వెంకటేష్, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అన్ని గ్రామ పంచాయతీల్లో పనిచేసే శానిటేషన్ వర్కర్లు, వాటర్ వాటర్మెన్లు, బిల్ కలెక్టర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు వివిధ కేటగిరీల కార్మికులందరూ ధర్నాలో పాల్గొనాలని ప్రకటనలో కోరారు.

### అచ్చంపేట పట్టణంలో 1.5 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం. అచ్చంపేట పట్టణంలో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తాం.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో అచ్చంపేట ప్రణాళికకు ఎస్డిఎఫ్ నిధులతో, 1.5 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా పట్టణంలోని 9,10,11,14,19 వార్డులో సిసి రోడ్లు ఏర్పాటుకు మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు.

### వైభవోపేతంగా శ్రీ జ్ఞానాంబికాదేవి 108 కలశాల అభిషేకాలు... శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7 వ రోజు శ్రీ జ్ఞానాంబిక దేవి గా దర్శనమిచ్చిన దుర్గాదేవి



**కొత్త కోట రూరల్ సూర్య :** కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వర దత్తదేవస్థానములో శ్రీజ్ఞానాంబికాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు ఏడవరోజు అమ్మవారికి 108 కలశాలతో పసుపు కుంకుమ పుష్ప జలాలతో అభిషేకం వైభవంగా జరిగింది.మొదట అర్చకులు వేదమంత్రాలతో సంకల్ప పూజలు జరిపి 108 కలశాలకు పూజలు నిర్వహించి మహామంగళహారతి సమర్పించి అభిషేకం ప్రారంభించగా భక్తులు స్వహస్తాలతో అభిషేకం చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు ఆలయకమిటీ అన్నదానం చేశారు.

## రాజనగరంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు కు మొదటి విడత గా రూ : లక్ష బిల్లు మంజూరు....

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం...**



**వనపర్తి రూరల్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ 12వ వార్డు రాజనగరంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఆకారపు జ్యోతి ప్రభుత్వ తరఫున మంజూరైన ఇందిరమ్మ ఇంటి మొదటి బిల్లును అందుకున్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు ఆకారపు జ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇల్లు లేని తనకు ఇందిరమ్మ ఇంటి పట్టాను నాకు పిలిచి అందజేశారని, ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకుంటున్న తనకి మొదటి విడతగా లక్ష రూపాయలు బిల్లును అందుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని ఆకారపు జ్యోతి, భర్త ఆకారపు శ్యామ్ ఎమ్మెల్యే మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొత్తగోళ్ల శ్రీనివాసులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెండెం కురుమూర్తి యాదవ్, చింతకాయల మన్యం, బాలకృష్ణ తో పాటు అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నేత మాజీ మంత్రి కేటీఆర్ ను కలవకుండా ముందస్తుగా అరెస్ట్ చేసిన పోలీసులు.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** ప్రతిపక్ష నాయకుడు మాజీ మంత్రి కేటీఆర్ అచ్చంపేట పట్టణం వస్తున్న సందర్భంగా హాస్టల్ వర్కర్లు కలుస్తారని ముందస్తు అరెస్టు చేయడాన్ని సిఐటియు జిల్లా సహా కార్యదర్శి ఎం శంకర్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 రోజులుగా హాస్టల్ వర్కర్లు నిరవధిక సమ్మె చేస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా సమస్య పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అచ్చంపేట పట్టణానికి భారతీయ సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేటీఆర్ వస్తున్న విషయాన్ని వర్కర్లు తెలుసుకొని కనీసం ప్రతిపక్ష నాయకుల దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తారని అనుకోని, వర్కర్లందరూ కూడా కేటీఆర్ ను కలవడానికి ప్రయత్నం చేస్తుంటే పోలీసులతో ముందస్తుగా ఆదివారం ఉదయమే ఇంటింటికి తిరిగి వాళ్ళని అరెస్టు చేయడానికి వారు తీవ్రంగా ఖండించారు. ఇట్లాంటి అక్రమ అరెస్టులతో ఉద్యమ పోరాటాలు నిలువరించలేరని, వారిని చర్చలకు పిలిచి వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గత ఎనిమిది నెలల నుండి జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ వర్కర్లు పండుగ పూట పస్తుల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందని, అట్టి విషయాన్ని పరిగణలోకి తీసుకొని వెంటనే వారి యొక్క జీతాలు వారి అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో హాస్టల్ వర్కర్లు పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. అక్రమ అరెస్టు చేసిన హాస్టల్ వర్కర్ నాయకులు వర్కర్స్ యూనియన్ చేసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్, రామ్లాల్ పద్మ,విజయ సునీత, తదితరులు ఉన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



**ఐజ సూర్య న్యూస్ :** ఆదివారం భగత్ సింగ్ యొక్క 118వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు. ఈ కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్ రామచంద్ర రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. అనంతరం కంపాటి భగత్ రెడ్డి మాట్లాడుతూ, భగత్ సింగ్ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి, తన చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగం చేశారు. ఆయన చూపిన మార్గం, ఆయన కలలలోని భారత్, ప్రతి యువకుడికి స్ఫూర్తి దాయకం. దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానుభావుని జ్ఞాపకం చేసుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆయన జననం 28 సెప్టెంబర్ 1907 లో పంజాబ్ రాష్ట్రంలోని బంగా గ్రామంలో జన్మించారు. భగత్ సింగ్ త్యాగస్ఫూర్తి నేటి రాజకీయ నాయకులకు, యువతకు ఒక మార్గదర్శకం కావాలి. దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావం %-% ఇవే నిజమైన అర్పణలు. బీజేపీ కార్యకర్తలు ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండాలని, భగత్ సింగ్ కలలు కంటూ వెళ్లిన సమాజాన్ని సాకారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు, ఎం.ఆశోక్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణాచారి, వీరయ్య చారి, మను రెడ్డి, ఖుషి, జి.రఘు, జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన కార్యవర్గం పార్టీని బలోపేతం చేయాలి

**- రాష్ట్ర బిజెపి నేత నామాజీ**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా లో నూతన బిజెపి కార్యవర్గం పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని బిజెపి రాష్ట్ర సీని యర్ నేత, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ పిలుపు నిచ్చారు. ఆదివారం పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ ఆధ్వర్యంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శులు తిరుపతి రెడ్డి,లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్,బలరాం రెడ్డి లతో పాటు బిజెపి సీనియర్ నేత నాగురావు నామాజీ, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులును శాలువాలతో ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లా డుతు కేంద్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.అందరూ కలిసి కట్టుగా కృషి చేసి జిల్లాలో బిజెపిని పటిష్టం చేయడానికి కృషి చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి జెండా ఎగుర వేయాల ని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ ఉపాధ్య క్షుడు మదన్,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, నాయకులు ప్రభంజన్, మొగులప్ప, కిరణ్, సూర్య కాంత,పట్టణ బి జె వై ఎం అధ్యక్షుడు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

### అడ్డె వాహనాల నూతన సంఘ సభ్యులు ఎన్నిక



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** తెలంగాణ అద్దె వాహనాల సంగం ఆదివారం యూనియన్ మీటింగ్ నిర్వహించారు. ఇంతకు ముందు ఉన్న అధ్యక్షులు ఖాదర్ ను అధ్యక్ష పదవి నుంచి తొలగించి కొత్తగా రఘు గౌడ్ ను అధ్యక్షులు గా కరీం ను జనరల్ సెక్రటరీ గా ,ధర్మ నాయక్ ను వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకొన్నారు.గత అధ్యక్షులు ఖాదర్ అవినీతి చేయడం వలన అతనిని తొలగించి కొత్త వారిని ఎన్నుకోన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు అబ్దుల్ రహమాన్ ,నరేష్ యాదవ్ ,సూర్యనాయక్ ,అర్షద్ ,తిరుపతి ,సుధాకర్ రెడ్డి, రాకేష్ ,కనకప్ప ,నిరంజన్ ,రమేష్ ,ఆంజనేయులు మదిరాజ్ ,నర్సింహా ,విజయ్ కుమార్ ,శేఖర్ ,యాదయ్య ,శివప్రసాద్ ,జీవన్ ,రాజు గౌడ్ ,శివకుమార్ గౌడ్ ,కిషన్ నాయక్ లు పాల్గొని తీర్మానం చేసి ఖాదర్ ను అధ్యక్ష పదవి నుంచి తొలగించి కొత్తగా రఘు గౌడ్ ,కరీం ,ధర్మ నాయక్ లను ఎన్నుకొన్నారు.

### ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన చిన్నతాండ్రపాడు జ్యోష్న



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు గ్రామ నివాసి ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి అందరినీ అవురా అనిపిస్తున్న జ్యోష్న గురించి ప్రతి ఒక్క యువతీ యువకులు తెలుసుకోవాలి ఇంటర్ చదివే సమయంలోనే తల్లిదండ్రులు ఇద్దరు ప్రమాదంలో మరణించగా చెల్లి నీ తమ్ముడిని తానే చూసుకుంటూ గురుకులంలో చదువుతూ ఒకపక్క ఉన్నత ఉద్యోగాల కోసం ప్రత్యేకంగా కష్టపడి ఎన్నో శ్రమ కోర్చి పెళ్లి చేసుకున్న తర్వాత కూడా చదువుపై అశ్రద్ధ చూపకుండా పట్టుదలతో గ్రూప్ 2 గ్రూప్ 3 గ్రూప్ 4 ఉద్యోగాలు సాధించి ఇటు గ్రామస్తులను అటు తోటి స్నేహితులను బంధువులను ఆశ్చర్యపరుస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారు. భర్త రవి మాట్లాడుతూ చదువు కోసం పరితపించే ఒక సావిత్రిబాయి పూలే లాంటిదని అలాంటి దానికి ఈరోజు ఇది ఒక వరమని అన్నారు. గ్రామస్తులు ఈమె వృత్తిలో కూడా ఇంకా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని దీవించారు.

## పెద్దకార్పాములలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు గ్రామ ప్రజలు.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని పెద్దకర్పాముల గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 126వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పాముల గ్రామంలో ఆదివారం బూత్ వారీగా వీక్షించారు. 21, 22, 23, 25వ బూత్‌లలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి బిజెపి నాయకులు, గ్రామస్తులు వీక్షించే విధంగా ఏర్పాటు చేసి వారు కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత ప్రధానమంత్రి మోదీ దేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ కేరళకు చెందిన మహిళా నావిగేటర్లు దాల్నీ, రూపల సాహస సముద్రయాత్రను గుర్తు చేశారు. అలాగే గాయకుడు భూపెన్ హజారిక జయంతి, ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు, గాంధీ జయంతి సందర్భంగా స్వదేశీ ఉత్పత్తుల వినియోగం, వాల్మీకి జయంతి ప్రాముఖ్యతను వివరించారు. రాబోయే దసరా, దీపావళి పండుగలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వైఎం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మేకల శివ, పెద్దకార్పాముల గ్రామ బూత్ అధ్యక్షులు పోచం రాజయ్య, నాయకులు ఎర్రబెల్లి నర్సయ్య, బీజేవైయం మండల అధ్యక్షుడు భరత్, బూత్ కమిటీ సభ్యులు నర్సింహులు, మల్లేష్, కిషోర్, రమేష్ పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో వీధి లైట్లు ఏర్పాటు చేసిన దాత

**- రాయిచెడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తోళ్ల ఆనంద్ యాదవ్**



**ఉప్పునంతల, సూర్య న్యూస్ :** ఉప్పునంతల మండలంలోని రాయిచెడు గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోళ్ల ఆనంద్ యాదవ్ తన సొంత ఖర్చుతో రూ. 50 వేల వ్యయంతో 60 వీధి లైట్లు ఏర్పాటు చేయించారు. దసరా, దీపావళి పండుగల సందర్భంలో గ్రామ ప్రజలకు సౌకర్యం కలిగేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఆయనపై గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. "ఇంకా లైట్లు అవసరమైతే మరిన్ని ఏర్పాటు చేస్తాను. గ్రామ అభివృద్ధి కోసం తన వంతుగా ఎప్పుడూ ముందుంటాను" అని ఆనంద్ యాదవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ రమేష్, యువకులు కొర్ర బాలు, గొడుగు నవీన్, బాలయ్య, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే 15లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి



**కోడేరు,సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని జనుంపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 15 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు. అలాగే పెళ్లి కానుక గా ఇచ్చే 30 వేల రూపాయలను ఒక లక్ష రూపాయలకు పెంచాలి. కార్మికుని వయోపరిమితికి సంబంధించి 50 సంవత్సరాలు దాటిన వారికి 6000 రూపాయలు పింఛన్ ఇవ్వాలి. కనీస కూలీ వచ్చేటట్టుగా ప్రభుత్వం చట్టం తీసుకురావాలన్నారు. 15 రోజుల్లో వారికి క్లైమ్ వర్తించే విధంగా ప్రభుత్వాలు పట్టించుకోవాలి అని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. శివశంకర్, మధు, భవన నిర్మాణ కార్మికులు బురాన్, బిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ లో పాల్గొని దుర్గాదేవిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంత కుమార్...



**కొత్త కోట రూరల్ సూర్య న్యూస్ :** ఆదివారం ప్రధానమంత్రి తన మనసులోని మాట మన్ కి బాత్ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంత కుమార్ వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో పాల్గొన్నారు. గ్రామంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాజేందర్ రెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బండారి శాంత కుమార్ గారు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గని నరసింహులు, రాష్ట్ర నాయకులు అయ్యగారీ ప్రభాకర్ రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు నారాయణ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాతాపూర్ గ్రామంలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

**పూర్వపు విద్యార్థులను అభినందించిన గ్రామ ప్రజలు.**

**విద్యార్థులు మిత్రులుగా కలిసి ఉండాలి. ఆరేపల్లి అర్జున్ యాదవ్.**



**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని సాతాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. 1994 నుంచి 2018 వరకు పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు, గురువులు, గ్రామ పెద్దలు ఒకే వేదికపై చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 25 %ూూజ% బ్యాచ్‌ల విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం గ్రామంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోనూ అరుదైన ఘట్టమని పలువురు అభిప్రాయపడ్డారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇది రక్త బంధం కాదు, స్నేహ బంధం. భవిష్యత్తులో కూడా అన్నదమ్ముల వలె ఒకరికి ఒకరు తోడ్పడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి అని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకుని, పొదుపు నిధి ద్వారా గ్రామాభివృద్ధికి, విద్యార్థుల సహాయానికి ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమానికి సబాధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి అర్జున్ యాదవ్, పూర్వ విద్యార్థులు రమేష్, మల్లేశ్, సురేష్, కిషోర్, వెంకటేశ్వర్లు, శాంతి, లక్ష్మీ, సుజాత, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి పల్లి లో భక్తిశ్రద్ధలతో దుర్గ మాత పూజలు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం దుర్గామాత పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, గ్రామస్తులు ఆవుల శ్రావణ్ కుమార్ అశ్విని దంపతులు ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం అన్నదాన కార్యక్రమం కోసం తమ వంతు రూ. 10,116 నగదు విరాళంగా ఉత్సవ కమిటీకి అందజేశారు, పూజ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడు -మతోన్మాద శక్తులను ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి

**- ఏఐఎస్ఎఫ్, ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 118వ జయంతి**



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సహాయకార్యదర్శి రాజు పిలుపునిచ్చారు. షహీద్ భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని ఏఐఎస్ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్ విగ్రహం కు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ సహాయ కార్యదర్శి రాజు, మాట్లాడుతూ ,భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో , ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, అధ్యక్షుడు రాజశేఖర్, ఏఐవైఎఫ్ కో కన్వీనర్ మహేష్ .ధర్మ తేజ.నవీన్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాపూర్వ విద్యార్థుల ఆత్మీయుల సమ్మేళనం.



**కోయిల కొండ సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన కోయిలకొండ జిల్లా పరిషత్ పాఠశాలలో 2001,2002 సంవత్సరపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం ఆదివారం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులకు విద్యాభ్యాసం బోధించిన గురువులను ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని విద్యార్థులు తెలిపారు. అదేవిధంగా చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను గుర్తుచేసుకొని పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జ్వలించే నిప్పుకణిక భగత్ సింగ్



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఎస్ఎఫ్ఐ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం న్యూటౌన్ చౌరస్తాలో భగత్ సింగ్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్ మాట్లాడుతూ, భారత స్వాతంత్రోద్యమం ఉవ్వెత్తున్న ఉద్యమ ఎగిసిపడుతున్న సందర్భంలో గాంధీజీ, నెహ్రూ లాంటి వారు స్వతంత్రం కోసం శాంతియుత పోరాటం జరిపితే,కొందరు విప్లవకారులు మాత్రం హింసా మార్గాన్ని ఎంచుకుని దేశ స్వాతంత్ర్యం కోసం తమ రక్తాన్ని చిందించారని అన్నారు. విప్లవకా రుల్లో షాహీద్ భగత్ సింగ్ ఒకరు. భగత్ సింగ్ 118వ జయంతిని అందరూ గుర్తించాలని అన్నారు. 23 సంవత్సరాల వయస్సులోనే దేశా నికి స్వాతంత్రం కావాలని, అసమానతలు లేని సమాజస్థాపనే లక్ష్యంగా పోరాడి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతుల్లో ఉరి తీయబడిన ధీశాలి. 1928లో సైమన్ కమిషన్ లాహోర్ కు వచ్చినప్పుడు సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా లాలా లజపతి రాయ్ నేతృత్వంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. హాజరైన జన సందోహాన్ని చల్లా చదురు చేసేందుకు పోలీసులు లాఠీచార్జ్ ప్రయోగించారు. ఈ లాఠీచార్జీలో లాలాలజపతిరాయ్ మరణించారు. ఆయన మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుఖ్ దేవ్ తాపర్, శివరాం, రాజ్ గురు స్కాట్ ను చంపాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్, నాయకులు నందు, జ్ఞాపిక, హేమలత, అజయ్, రాము, మణికంఠ, జాఫర్, నవ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహా చండీదేవి అవతారం

**- అమ్మవారి దర్శనానికి భక్తుల రద్దీ**

**- ప్రసాద వితరణ, అన్నదానంతో ఉత్సవ శోభ**



**వనపర్తి, సూర్య న్యూస్ :** శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రధాన మండపాల లో శనివారం ఏడవ రోజు అమ్మవారు మహా చండీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారు వెలసిన మండపాలకు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మండపాల ప్రాంగణం లు జయజయకారాలతో మార్మోగింది. మహా చండీదేవిగా అలంకారించిన అమ్మవారిని చూడటానికి వచ్చిన భక్తులు పూజలు నిర్వహించి, ప్రత్యేక ఆరాధనలు చేశారు. వేదఘోషలు, శక్తిపీఠ రుగ్మిణి చండీ పఠనాలతో జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర దేవాలయం, కన్యకాపరమేశ్వరి దేవాలయం, పాత బజార్, బండారు వారి వీధి, పెద్దమ్మ గుడి, హనుమాన్ టెకిడి, బసవన్న గడ్డ శివాలయం, కృష్ణదేవరాయ నగర్, ఆర్టీసీ కాలనీ, సాయి నగర్ కాలనీ, రాంనగర్ కాలనీ, సంత బజార్ ఇంకా పలు ప్రాంతాల్లో వెలసిన అమ్మవారి మండపాలు పుణ్యక్షేత్రంగా మారాయి. అర్చకులు శాస్త్రోక్తంగా నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. భక్తులకు ప్రసాదాల పంపిణీ, సహపంక్తి భోజనాలు ఘనంగా కొనసాగాయి. వలంటీర్ల సహకారంతో అన్నదాన కార్యక్రమం మరింత సవ్యంగా నిర్వహించారు. మహా చండీ దేవి మహిమ: మహా చండీ దేవి దుర్గామాత 9 రూపాలలో ఒక ముఖ్యరూపం. శత్రుసంహారిని, భయహారిణి, శక్తిస్వరూపిణిగా పూజలందుకుంటారు. ఈ రోజున అమ్మవారి భక్తి, తపస్సుతో చేయబడిన పూజలు అతి ఫలప్రదమని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రముఖులు, మహిళా సంఘాలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## మహా చంటి అవతారంలో అమ్మవారు



**లింగాల, మేజర్ న్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో లింగాల మండలంలో వివిధ గ్రామాలలో వైభవంగా తిరుగుతున్నాయి. మండల కేంద్రమైన లింగాలలోని మార్కెట్లో ప్రత్యేక మండపంలో కొలువుతీరిన దుర్గామాత రోజుకో అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నది. ఏడవ రోజు అయిన ఆదివారం మహా చండీ అలంకరణలో దుర్గామాత భక్తులకు దర్శనమిచ్చింది. అర్చకులు దారూరి రామాచార్యులు మహా చండి విశిష్టతను భక్తులకు వివరిస్తూ మహా చండి ప్రశాంత వదనంలో ఉమా గౌరీ పార్వతి జగన్మాత భవాని గా పిలుస్తారని, భయంకరమైన రూపంలో ఉన్నప్పుడు దుర్గా కాళీ చండీ భైరవి పేర్లతో పిలుస్తారని వెల్లడించారు. మహిళలు,భక్తులు అమ్మవారికి ఎరుపు రంగు వస్త్రాన్ని సమర్పించి ఎర్ర ఎర్రటి పూలతో పూజించి, నైవిద్యాన్ని సమర్పించారు. చండీ ధ్యానం, లలిత సహస్రనామ స్తోత్రం, ఖడ్గమాల పఠించారు. అమ్మవారి మాల ధరించిన యువకులు, చిన్నారులు ప్రతిరోజు అమ్మవారికి సేవ చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



**అచ్చంపేట, సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అమరావతి సచివాలయంలో శనివారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి తో కలిసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని టీపీసీసీ ఉపాధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి మాచర్ల మరియు అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని కృష్ణా నదిపై బ్రిడ్జి ఏర్పాటు చేయుట కొరకు , ఏపీ ప్రభుత్వం నుండి వంతెన ఏర్పాటుకు సహకరించాలని, మరియు శ్రీశైలం దేవస్థానం పాలకమండలిలో అచ్చంపేట నియోజకవర్గం నుండి సభ్యులను నియమించాలని కోరారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. అనుకూలంగా స్పందించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మాచర్ల – అచ్చంపేట ప్రాంతంలో ఉన్నటువంటి కృష్ణా నదిపై వంతెన ఏర్పాటుకు త్వరలోనే ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఇరు రాష్ట్రాల మధ్య వంతెన ఏర్పాటుకు తమ ప్రభుత్వం నుండి ప్రత్యేక చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారని,శ్రీశైలం దేవస్థానం పాలకమండలి లో అచ్చంపేట నియోజకవర్గం నుండి సభ్యులను నియమించుకోవాలని సంబంధిత దేవాదాయశాఖ స్థానిక ఎమ్మెల్యేను ఆదేశించారు. ఏపీ ముఖ్యమంత్రిని కలిసిన వారిలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన దేశమోని లక్ష్మమ్మ, నకినముని నరసమ్మ, అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామస్తుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణ సాయంగా ఇరు కుటుంబాలకు మూడు వేల రూపాయల చొప్పున నగదును తన అనుచరుల ద్వారా అందజేశారు.ఇంటి పెద్దను కోల్పోవడం చాలా బాధాకరమని అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశం వెంకటరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు గౌడుగు చంద్రశేఖర్, నరేష్, యువజన నాయకులు తాండ్ర తిరుపతయ్య, నిజాముద్దీన్, గంజి రమేష్, కిషోర్, సత్యపాల్, ఆంజనేయులు, సురేష్, ఓర్స్ యాదగిరి, చింతకాయల లక్ష్మయ్య, పలుసా శ్రీకాంత్, కుమారి వెంకటేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

## ఉమామహేశ్వరం దేవాలయానికి భక్తుల రాకపోకలకు తాత్కాలిక నిషేధం.



**అచ్చంపేట, సూర్య న్యూస్ :** అచ్చంపేట మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉమా మహేశ్వరం దేవాలయం వద్ద ఇటీవలి ఎడతెరిపి వర్షాల ప్రభావంతో కొండచరియలు విరిగిపడి భక్తులకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొంది.

అటవీశాఖ అధికారులు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని, భక్తుల భద్రత దృష్ట్యా దేవాలయానికి తాత్కాలికంగా రాకపోకలను నిషేధించారు. కొండచరియలు పూర్తిగా సురక్షితంగా పునరుద్ధరించేవరకు ఎవరూ దేవాలయ ప్రాంగణంలోకి ప్రవేశించరాదని స్పష్టం చేశారు. సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ, “ఇటీవలి వర్షాల కారణంగా పర్వత ప్రాంతంలో మట్టి తడిసిపోవడంతో భారీ రాళ్లు, కొండ చరియలు కూలిపడే అవకాశం ఉందని. ఈ పరిస్థితుల్లో భక్తుల ప్రాణ భద్రతకు ముప్పు తప్పదని భావించి తాత్కాలికంగా ఈ నిర్ణయం తీసుకున్నాం అని. పనులు పూర్తయిన వెంటనే భక్తులకు సమాచారం ఇస్తాం” అని తెలిపారు.భక్తులు ఈ పరిస్థితిని అర్థం చేసుకుని సహకరించాలని అటవీశాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## సమాజంలోని ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలి.

### - మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి.





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** సమాజంలోని ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో 37వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు, ఉత్సవ ఒక కమిటీ అధ్యక్షులు గందెరవి, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 7 వ రోజు శ్రీ శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు, దంపతలచే కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి పార్టీ నాయకులు శాకాంబరీ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయనకు అంతకుముందు దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ మన పెద్దల సంపద, సనాతన ధర్మం, హిందూ సంస్కృతి సంప్రదాయాలను మనకు అందించారని ఇప్పుడు సంపదను కాపాడుకుంటూ, సనాతన ధర్మాన్ని మన పిల్లలకు నేర్పాడం లేదని అన్నారు, దైవ భక్తి,దేవతల చరిత్ర గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆచారి ని,కండె హరిప్రసాద్ ను, స్థానిక బిజెపి పార్టీ నాయకులను దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. ఆనంతరం వాసవి క్లబ్ అంతర్జాతీయ ఆద్వర్యంలో పది, ఇంటర్, డిగ్రీ లో 98 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు 10 వేల రూపాయల స్కాలర్ షిప్ పట్టణానికి చెందిన 5 మంది విద్యార్థులకు వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు,అధ్యక్షుడు బాదం రాఘవేందర్ లు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్, వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ పేద విద్యార్థులకు, మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉన్నత చదువులకు ఎంతో సహాయం గా ఉంటుందని తాను ఇలాంటి ప్రోత్సాహం కోసం 5 లక్షలు, 50 మందికి కి సహాయం అందించడం జరిగిందన్నారు. ఆదే విధంగా సంప్రదాయ బద్ధంగా దుస్తులు అలంకారం తో దేవాలయానికి వచ్చిన మహిళల కు లక్కీ డ్రా ద్వారా ఎంపికైన ఇద్దరికీ రాచూరి రాంమోహన్ సహకారంతో బహుమతులు అందజేశారు. ఆనంతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి, నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబు తరుణ్ , ఆర్యవైశ్య సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు, భక్తులు తదితరులు ఉన్నారు.

## మక్తల్ లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు...



**మక్తల్, సూర్య న్యూస్ :** జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐపియస్ ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలోని బస్టాండ్, బ్యాంకుల వద్ద రద్దీ గల ప్రధాన చౌరస్తాల్లో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పూర్తి స్థాయిలో నిఘా ఉంచి, ఫింగర్ ప్రింట్ డివైస్ తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని మక్తల్ యస్ఐ వై.భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా యస్ ఐ వై.భాగ్యలక్ష్మిరెడ్డి మాట్లాడుతూ...పట్టణ కేంద్రంలోని బస్టాండ్, ప్రధాన చౌరస్తాల వద్ద అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బస్సుల్లో ప్రయాణించేటప్పుడు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని తమ విలువైన బంగారు వస్తువులను, బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని కోరారు అలాగే అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అలాగే బ్యాంకుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు డ్రా చేసుకోవడానికి మరియు అమౌంట్ డిపాజిట్ చేయడానికి వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బ్యాంకుల వద్ద దొంగలు మాట వేసి వెంట ఫాలో అయి దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తలు పాటించాలని యస్ఐ కోరారు. మక్తల్ పరిధిలో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని యస్ఐ తెలిపారు. ఈ తనిఖీల్లో మక్తల్ పోలీసులు నరేష్, మహేష్ పాల్గొన్నారు.

## రాజా రాజరాజేశ్వరి దేవి భక్తులకు దర్శనం



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఏడో రోజు ఆదివారం శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం నుంచే అమ్మవారి మూలవిరాట్తో పాటు ఉత్సవ విగ్రాహానికి ఆలయ అర్చకులు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య దంపతులు పూజలో కూర్చుకున్నారు. మహిళలు, చిన్నారులు చిన్నమ్మవారి వద్ద కుంకుమార్చన, తదితర పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పురుషులు, మహిళలు పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆడారు. అనంతరం ఆలయ అర్చకులు మహా మంగళహారతి నీరాజనం ఇచ్చి భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. దాతల సహకారంతో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అన్నప్రసాదం, అల్పాహారం వితరణ చేశారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757